క్లుప్తంగా

ఉచితంగా దరఖాస్తు ఫారాలు

నల్లగొండ టూటౌన్: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారంటీల పథకాల కోసం అన్ని వార్డుల్లో దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచామని, ప్రజలు దరఖాస్తు ఫారాలను ఉచితంగా పొందాలని మున్సిపల్ కమిషనర్ కందుకూరి వెంకటేశ్వర్లు గురువా రం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు ఫారాల క్రయవిక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

క్రైస్తవులకు దుస్తుల పంపిణీ



దుస్తులు అందజేస్తున్న జెడ్పీటీసీ స్వర్ణలత

కేతేపల్లి : రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవులకు ఉచితంగా పంపిణీ చేసిన దుస్తులను గురువారం జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, రెవెన్యూ అధికారులు కేతేపల్లిలో అందజేశారు. ఈ కార్యక్రమంలో డీటీ దివ్య, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ మండల అధ్యక్షుడు బల్లెం జీవప్రకాశం, సాయిని జాకబ్, హోసేన్, సుదర్శన్, డేనియల్, జాషువా, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ ఎత్తివేయాలి



వేడుకల్లో పాల్గొన్న సేల్స్ రిప్రజెంటేటివ్‌లు

నల్లగొండ టౌన్: మందులపై జీఎస్టీ ఎత్తివేయాలని మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్‌ల అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోటా సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక అసోసియేషన్ కార్యాలయం వద్ద జెండాను ఆయన ఎగురవేసి మాట్లాడారు. రావుల రవికుమార్, పోలా రమేష్, మహేష్‌గౌడ్, అనిల్‌కుమార్, స్వామి, రాంబాబు, నరేష్, వెంకటేష్, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

చౌటుప్పల్ : మండల పరిధిలోని ఎనగండితండాలోని గ్రామ పంచాయతీ బోరుమోటార్లు అమ్ముకున్న వ్యక్తులపై చర్య తీసుకోవాలని కోరుతూ గురువారం గ్రామానికి చెందిన పలువురు ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరంటోతు నీలునాయక్, చందానాయక్, పానుగోతు లచ్చునాయక్ తదితరులు ఉన్నారు.

దరఖాస్తుల స్వీకరణ గడువు పెంచాలి

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయాస్తం ప్రజా పాలన దరఖాస్తుల గడువును పెంచాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గాదగోని మహేష్ గౌడ్ కోరారు. గురువారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ ఆరు గ్యారంటీ పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించకుండానే హడావుడిగా ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు అని ప్రకటించడంతో ప్రజలు కొంత ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదే విధంగా ఆధార్, మీసేవా కేంద్రాల్లో ప్రజలు కార్డుల కోసం మరింత ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు నరసింహ్మా, లక్ష్మయ్య, రాజన్న, నాగన్న, యాదయ్య, వెంకటయ్య, నాగేందర్, కృష్ణ తదితరులున్నారు.

దివీస్ సేవలు అభినందనీయం

చౌటుప్పల్ : విద్యాభివృద్ధికి దివీస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎస్.లింగోటం సర్పంచ్ ఆకుల సునీతాశ్రీకాంత్ అన్నారు. గురువారం గ్రామంలోని ప్రాథమిక,ఉన్నత పాఠశాలల విద్యార్థులకు దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో స్కూల్‌బ్యాగులు, షూ, పాదరక్షలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు జయంత్‌కుమార్, దివీస్ ప్రతినిధులు వల్లూరి వెంకటరాజు, సాయికృష్ణ పాల్గొన్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు



కేతేపల్లి ఎస్సీ కాలనీ సమీపంలో ఫెన్సింగ్ లేని ట్రాన్స్‌ఫార్మర్

కేతేపల్లి: మండల కేంద్రంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు జనావాసాల మధ్య ఫెన్సింగ్ లేకుండా ప్రమాదకరంగా ఉన్నాయి. నిత్యం రద్దీగా ఉండే ప్రదేశాల్లో, కూడళ్లలో ట్రాన్స్‌ఫార్మర్ల ఫీజులు చేతికందే ఎత్తులో ఉండడంతో దారినపోయే పశువులు, చిన్న పిల్లలకు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని ట్రాన్స్‌ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆరు గ్యారంటీలు అందించడమే లక్ష్యం

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం
- ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభం
- దరఖాస్తులు స్వీకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు



నార్కట్‌పల్లి : ప్రజా పాలన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీరేశం



నల్లగొండ రూరల్ : దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎస్పీ అపూర్వరావు

నకిరేకల్ : శాసన సభ ఎన్నికల ముందు సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీంలు పేద ప్రజలందరికీ అందజేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీలోని 7, 8, 9, 10వ వార్డుల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ బాలాజీ ఆధ్వర్యంలో జరిగిన ఆయా కార్యక్రమాల్లో ప్రత్యేక అధికారి కోటేశ్వర రావు, కౌన్సిలర్లు కొండ శ్రీను, పన్నాల పావని శ్రీనివాస్‌రెడ్డి, చౌగోని అఖిల లక్ష్మీనారాయణ, చౌగోని రజితశ్రీనివాస్, గాజుల సుకన్య, నాయకులు వంటిపాక యేసురత్నం, పన్నాల రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మంగళపల్లి, మోదినిగూడెం, గోరెంకలపల్లి గామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు ప్రారంభించారు. ఎంపీడీఓ రమేష్ దీన్ దయాళ్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల అమలే ధ్యేయం..

చిట్యాల: ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాల అమలే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని శివనేనిగూడెం, వెంబావి గ్రామాల్లో గురువారం అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలానికి సాగునీరు అందించే ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాల్వలతోపాటు బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. వారం రోజుల క్రితం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలపై ఆరుగురు రాష్ట్ర మంత్రులు సమీక్ష నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, మండల ప్రత్యేక అధికారి ఖాజా నాజీం అలీ, తహసీల్దార్ దశరథ, ఎంపీడీఓ బి.లాజర్, జెడ్పీటీసీ సుంకరి ధనమ్మ, తాళ్ళవెల్లెంల ఎంపీటీసీ వడ్డెపల్లి లక్ష్మయ్య, వెంబాయి, తాళ్ళవెల్లెంల సర్పంచ్‌లు అద్దెల నర్సిరెడ్డి, జనగాం రవీందర్‌గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, నర్రా మోహన్‌రెడ్డి, ఎద్దులపురి కృష్ణ, అద్దెల లింగారెడ్డి, ఎడ్ల మహలింగం, ఆవుల యాదయ్య పాల్గొన్నారు. మండలంలోని ఎలికట్టె, బొంగోనిచెర్వు, ఆరెగూడెం గ్రామాల్లో అభయహస్తం దరఖాస్తులను గురువారం అధికారులు తీసుకున్నారు. ఎంపీపీ కొలను సునిత, సర్పంచ్‌లు ఉయ్యాల సత్తయ్యగౌడ్, సామిడి మోహన్‌రెడ్డి, అర్రూరి స్వామి, పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేష్ పాల్గొన్నారు.

6 గ్రామాల్లో 523 దరఖాస్తులు

నల్లగొండ రూరల్ : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అభయ హస్తం కింద 5 పథకాలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గురువారం నల్లగొండ మండలంలో ప్రారంభించారు. నల్లగొండ మండలంలోని 6 గ్రామ పంచాయతీల్లో మొత్తం 523 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. కొండారం, చెన్నుగూడెం, రసూల్‌పురం, అన్నారెడ్డి గూడెం, రాములబండ, దీపకుంట గ్రామాల్లో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ మాధవరెడ్డిలు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పానగల్ పశుగణాభివృద్ధి కార్యాలయంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎస్పీ అపూర్వరావు పరిశీలించారు.



మునుగోడు: కల్వలపల్లిలో అధికారులకు సూచనలు ఇస్తున్న జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి

కనగల్: మండలంలోని బుడుమర్లపల్లి, మార్తినేనిగూడెం, ఇరుగంటిపల్లి, ఏమిరెడ్డిగూడెం గ్రామాల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహసీల్దార్ జ్యోతి, సర్పంచులు కారింగు పార్వతమ్మజానయ్య గౌడ్, బండమీది రాము, ఏమిరెడ్డి పద్మనర్సిరెడ్డి, కుదాలి రాజేశ్వరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

80 దరఖాస్తులు

చండూరు: ఉమ్మడి చండూరు, గట్టుప్పల్ మండలాల్లోని తాస్కానిగూడెం, జోగిగూడెం, పడమటి తాళ్ళ, కమ్మగూడెం గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. మొదటి రోజు 80 దరఖాస్తులను అధికారులకు ప్రజలు అందజేశారు. చండూరు మండలం తాస్కానిగూడెం, చండూరు మున్సిపల్ కేంద్రంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఆర్డీఓ దామోదర్‌రావు పరిశీలించారు. మండల ప్రత్యేక అధికారి సురేష్, తహసీల్దార్లు రవీందర్ రెడ్డి, లావణ్య, మున్సిపల్ కమిషనర్ కరణ్ పాల్గొన్నారు.

మునుగోడు: ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలకు అర్హులైన ప్రజలు గ్రామాల్లో నిర్వహించే ప్రజా పాలనను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్ రెడ్డి, చండూరు ఆర్డీఓ దామోదర్‌రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ చైర్మన్ నారబోయిన స్వరూపరాణి రవి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు చల్మెడ, కల్వకుంట్ల, కల్వలపల్లి, పలివెల గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖాస్తు వెంట ఆధార్, తెల్ల రేషన్ కార్డు జీరాక్స్‌లు జతచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి, తహసీల్దార్ ఎం.నరేందర్, ఎంపీడీఓ భాస్కర్ గౌడ్, డిప్యూటీ తహసీల్దార్ నరేష్, సూపరింటెండెంట్ విజయభాస్కర్, సర్పంచ్‌లు పగిళ్ల భిక్షం, కర్నాటి మహేశ్వరి, గజ్జల బాలరాజు గౌడ్, వంటెపాక జగన్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



కట్టంగూర్ : బాస్కర్లబాయిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ ముత్తిలింగయ్య, అధికారులు

ప్రజా పాలనలో దరఖాస్తుల వెల్లువ

నాంపల్లి: మండలంలోని బండి తిమ్మాపురం, గట్లమల్లేపల్లి, రాందాస్‌తండా, నర్సింహులగూడెం గ్రామాల్లో గురువారం ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజల నుంచి 1101 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేశారు. మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, తహసీల్దార్ దేవ్‌సింగ్, ఎంపీడీఓ శేషుకుమార్, డీటీ ఇసాక్, సత్యనారాయణ, సూపరింటెండెంట్ జాకీర్, పంచాయతీ ఏఈ సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెల్ల కాగితంపై దరఖాస్తు చేసుకోవచ్చు

మర్రిగూడ: ప్రజా పాలన కార్యక్రమంలో ఆరో గ్యారంటీ యువ వికాసం, నూతన రేషన్‌కార్డు కోసం తెల్ల కాగితంపై అధికారులకు దరఖాస్తు చేసుకోవచ్చని జెడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి తెలిపారు. గురువారం వట్టిపల్లి, కొట్టాల గ్రామాల్లో దరఖాస్తులను ఆయన పరిశీలించి మాట్లాడారు. వలస వెళ్లిన వారి దరఖాస్తులను కూడా వారి కుటుంబసభ్యుల నుంచి స్వీకరిస్తామని అన్నారు. మొదటి రోజు మర్రిగూడ–181, దామెరభీమనపల్లి–259, వట్టిపల్లి–141, కొట్టాల–125 మొత్తం 806 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, ఎంపీడీఓ జె.వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్‌లు నల్ల యాదయ్య, కుంభం శ్రీనివాస్‌రెడ్డి, కల్లు స్వాతినవీన్‌రెడ్డి, గంట కవితయాదయ్య, డీటీ జుటూరు తారకరామన్, సూపరింటెండెంట్ యాకుబ్, ఏఈలు వెంకటేశ్వర్లు, రాజేష్, ఏపీఓ హరి, ఏపీఎం వెంకటేశం, పంచాయతీ కార్యదర్శులు యూసుఫ్, అక్షిత తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: అర్హులకు సంక్షేమ పథకాలను అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ ఎర్ర రణీల అన్నారు. మండలంలోని జాలోనిగూడెంలో ప్రజా పాలన క్యాక్రమాన్ని గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. జాలోనిగూడెంలో 122 దరఖాస్తులు, బండమీదిగూడెంలో 140, రామగిరిలో 197 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ లక్ష్మయ్య తెలిపారు. మండల ఇన్‌చార్జ్ అధికారి శ్రీధర్ రెడ్డి, తహసీల్దార్ పాల్‌సింగ్, ఎంపీడీఓ లక్ష్మయ్య, ఎంపీఓ సుధాకర్, ఆయా గ్రామాల సర్పంచులు షేక్ ఖాసీంబీ, మెట్టు జయమ్మ, బండారు శంకర్, ఎంపీటీసీలు యానాల లింగారెడ్డి, జోగు సైదమ్మ, పాక రాములు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శాలిగౌరారం : జాలోనిగూడెంలో ప్రజా పాలన ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ ఎర్ర రణీల

నార్కట్‌పల్లి : ప్రజా పాలన కార్యక్రమం మొదటి రోజు మండలంలోని బాజకుంట, చెర్వుగట్టు, కొండపాకగూడెం, గోపలాయపల్లి గ్రామాల్లో నిర్వహించారు. ఎమ్మెల్యే వేముల వీరేశం చెర్వుగట్టు గ్రామంలో పాల్గొని ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య, ఎంపీడీఓ జి.యాదగిరి, ఎంఈఓ నర్సింహ, కాంగ్రెస్ నాయకులు బత్తుల ఉషయ్య, నేతగాని కృష్ణ, వరాల రమేష్, రేగట్టే నవీన్‌రెడ్డి, గడ్డసు శిధర్‌రెడ్డి, నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు,

మొదటి రోజు 445 దరఖాస్తులు

నార్కట్‌పల్లి మండలంలో మొదటి రోజు 445 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ యాదగిరి తెలిపారు. బాజకుంటలో 114, చెర్వుగట్టులో 69, కొండపాక గూడెంలో 72, గోపాలయపల్లిలో 90 దరఖాస్తులను స్వీకరించినట్లు తెలిపారు.

కేతేపల్లి: ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఉప్పలపహాడ్, కొత్తపేట గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. కొత్తపేటలో 247, ఉప్పలపహాడ్‌లో 258 దరఖాస్తులు ప్రజల నుంచి స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, సర్పంచ్‌లు బచ్చు జానకిరాములు, గుర్రం శశికళ, ఎంపీడీఓ హరికృష్ణ, తహసీల్దార్ ఎస్ మధుసూదన్‌రెడ్డి, అధికారులు మౌనిక, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ : మండలంలోని నల్లగుంటబోలు, మల్లారం, బాస్కర్లబాయి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామస్తుల నుంచి అధికారులు ప్రజాప్రతినిధులతో కలిసి ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య దరఖాస్తులు స్వీకరించారు. మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, ఎంపీడీఓ పి.సునిత, డీటీ సుకన్య, ఎంపీటీసీ పాలడుగు హరికృష్ణ, సర్పంచ్‌లు శ్రీరాములు, లింగమ్మ తదితరులున్నారు.



కనగల్: బుడుమర్లపల్లిలో ప్రజా పాలనలో పాల్గొన్న తహసీల్దార్ జ్యోతి



చండూరులో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



నాంపల్లి: బండి తిమ్మాపురంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రత్యేక అధికారి



కేతేపల్లి: కొత్తపేటలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

విద్యార్థులకు మాక్ పోలింగ్



ఓటు హక్కు వినియోగించుకున్న విద్యార్థులు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని సాందీపని ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో గురువారం విద్యార్థులకు సార్వత్రిక ఎన్నికల మాక్ పోలింగ్ నిర్వహించారు. ఓటింగ్, ఎన్నికల విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా ఎన్నికల్లో పాల్గొని ఓటు హక్కు వినియోగించుకున్నారు. నామినేషన్లు దాఖలు చేయడం, బ్యాలెట్ పేపర్ ద్వారా ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు కార్యక్రమాలు చేపట్టారు. ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థినికి ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గట్టిగొర్ల యాదగిరి, మాంద్ర సంపత్ కుమార్, వీరస్వామి, పద్మ, నాగమణి, రేణుక, మంగ, లావణ్య, రాజేశ్వరి ఉన్నారు.

కథల పుస్తకాలు అందజేత



పుస్తకాలు అందజేస్తున్న బుచ్చిరెడ్డి

చండూరు: రచయిత, ఉపాధ్యాయుడు కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి తాను రాసిన బంతిపూలు బాలల కథల పుస్తకాలతోపాటు బాలల కోసం తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో వెలువడిన పుస్తకాలు, చెలిమి కథల పుస్తకాలను గురువారం చండూరులోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల ఎస్ఓ మంజులకు అందించారు. ఇంగ్లిష్ టీచర్ గీతాంజలి పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా పాలన సాగాలి



మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

మర్రిగూడ: రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కోటి ఆశలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులైన ఎస్ఎల్‌బీసీ సొరంగం, మునుగోడు నియోజకవర్గానికి సాగు, తాగు నీరు అందించే శివన్నగూడ రిజర్వాయర్ నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. బూడిద సురేష్ అధ్యక్షత జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, చల్లం పాండురంగారావు, బుర్ర శేఖర్, ఎరుకల నిరంజన్ , పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయంలో పడిపూజ మహోత్సవం

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని రామగిరి అయ్యప్ప స్వామి ఆలయంలో గురువారం గురుస్వాములు కలిషన్ అశోక్, కొండల్, కంజర శ్రీను ఆధ్వర్యంలో అయ్యప్ప పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. నందకిశోర్, గ్రీష్మ, ప్రీతి, జయేష్, మహేష్, గాలిబ్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ ఐశ్వర్య సాయి మందిరంలో సాయి స్వాములు గురువారం ఇరుముడితో షిర్డీ యాత్రకు బయలుదేరారు. ముందుగా సాయి మందిరంలో మాలధారులు ఇరుముడి పూజలు ఘనంగా నిర్వహిచారు. స్వాములు బ్రహ్మదేవర వేణు, మునుగోని సైదులు, వంటిపాక సైదులు, కూరెళ్ల శ్రీనివాస్, సోమన్న, వెంకటేశ్వర్లు, సురేందర్, సంతోష్, సాయి ,నందర్, ఆలయ పూజారి దుర్గి మురళిధర్ శర్మ, పాల్గొన్నారు.



రామగిరిలోని అయ్యప్ప ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మాలధారులు

పొంచి ఉన్న ప్రమాదం



కేతేపల్లిలో డ్రైయినేజీపై దెబ్బతిన్న స్లాబు

కేతేపల్లి: మండలకేంద్రంలో జాతీయ రహదారి పక్కన నిర్మించిన మురుగు కాల్వపై స్లాబు పగిలి ప్రమాదకరంగా మారింది. జాతీయ రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించిన సమయంలో కేతేపల్లిలో సర్వీసు రోడ్డుకు జాతీయ రహదారికి మధ్యలో గ్రామం ఒక చివర నుంచి మరో చివర వరకు మురుగు కాల్వలను నిర్మించారు. మురుగు కాల్వపై సిమెంటు, కంకర మిశ్రమంతో తయారు చేసిన బిల్లలను స్లాబుగా వేశారు. అయితే సూర్యాపేట వెళ్లే వైపు బస్‌స్టేజీ సమీపంలో హైవే నుంచి సర్వీసు రోడ్డు మీదకు రాకపోకలు సాగించే ద్విచక్ర వాహనాదారులు, ట్రాక్టర్లు, ఆటోలు మురుగు కాల్వపై నుంచి వెళ్తుండడంలో స్లాబు ధ్వంసమై ప్రమాదకరంగా మారింది. ఎలాంటి ప్రమాదం జరగకముందే మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

31న కబడ్డీ జట్ల ఎంపిక

హాలియా : ఈ నెల 31న సాగర్ నియోజకవర్గంలోని హిల్‌కాలనీ బీసీ బాలుర పాఠశాల్లో నల్లగొండ జిల్లా బాలబాలికల జూనియర్ కబడ్డీ జట్ల ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు భూలోక రావు, కర్తయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పోటీల్లో బాలికలు, బాలుర వయస్సు 20ఏళ్ల లోపు ఉండాలని బాలురు 75కేజీలు, బాలికలు 70కేజీల బరువు కలిగి ఉండాలన్నారు. కబడ్డీ పోటీల్లో ఎంపిక బాల బాలికల జట్లు జనవరి 11నుంచి 14వరకు సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్‌లో జరగనున్న 47వ తెలంగాణ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల పోటీల్లో నల్లగొండ జిల్లా జట్టు పాల్గొంటాయన్నారు. ఈ ఎంపికలో జిల్లాలోని కబడ్డీ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొనాలని తెలిపారు.

ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



నల్లగొండ : ర్యాలీలో పాల్గొన్న నాయకులు



మునుగోడు : జెండా ఎగురవేస్తున్న నాయకులు

నల్లగొండ: నాకు మున్సిపల్ చైర్మన్ పదవి, నుడా పదవి ఏదీ అక్కరలేదు.. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, మా నాయకుడు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ముఖ్యం.. మంత్రి చెప్పిందే చేస్తానని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పానగల్‌లో ఘనంగా నిర్వహించారు. నల్లగొండ పట్టణంలోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుంచి పానగల్ వరకు కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి కేక్ కట్ చేశారు. అనంతరం మోహన్‌రెడ్డి మాట్లాడుతూ పదవుల విషయంలో తమ మధ్య భేదాభిప్రాయాలు ఉన్నాయని చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు.మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, వంగూరి లక్ష్మయ్య, మనిమద్దె సుమన్, కౌన్సిలర్లు బుర్రి రజితయాదయ్య, బొజ్జ శంకర్, హిమబిందు, రుద్రాక్షి వెంకన్న, జానియాదవ్, నాంపల్లిభాగ్య, సురెడ్డి సరస్వతి, ఆలకుంట్ల నాగరాజు, ఇబ్రహీం, జూలకంటి సైదిరెడ్డి, కంచు మధుసూదన్, పల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, గాలి నాగరాజు, కార్తిక్, పోలే జయకుమార్, అశోక్ సుందర్, లింగయ్య, యాదయ్య, పాల్గొన్నారు.

తిప్పర్తిలో..

రామగిరి(నల్లగొండ): కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని తిప్పర్తి మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ మండల అధ్యక్షుడు జూకూరి రమేష్, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మిలింగారావు, చింతకుంట్ల రవీందర్‌రెడ్డి, పాశం నరేష్‌రెడ్డి, బద్దం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం నకిరేకల్‌లో ఘనంగా జరుపుకున్నారు. మెయిన్ సెంటర్‌లో ఇందిరా గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి పార్టీ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు దైద రవీందర్, పూజర్ల శంభయ్య, ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు, నాయకులు పన్నాల రాఘవరెడ్డి, గాజుల సుకన్య, నకిరేకంటి ఏసుపాదం, యాస కరుణాకర్‌రెడ్డి, బ్రహ్మదేవర రమేష్, గునగంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం కేతేపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంపసాటి శ్రీనివాస్‌యాదవ్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, డీసీసీ కార్యదర్శి కోట పుల్లయ్య, మాజీ జెడ్పీటీసీ జటంగి లక్ష్మమ్మ వెంకటనర్సయ్య, మట్టి సునిత, సల్మాన్, ఎండ సంధ్యప్రవీణ్, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ అలుగుబెల్లి మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కట్టంగూర్ : కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం కట్టంగూర్‌లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్యగౌడ్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, మాజీ జెడ్పీటీసీలు సుంకర బోయిన నర్సింహ, మాద యాదగిరి, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, ఎంపీటీసీ పాలడుగు హరికృష్ణ, చెరుకు యాదగిరి, ముక్కాముల శేఖర్, చెరుకు సైదులు, బొడ్డుపల్లి సైదులు, మర్రి రాజు, రెడ్డిపల్లి వీరస్వామి పాల్గొన్నారు.

చిట్యాల: కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం చిట్యాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, ఎద్దులపురి కృష్ణ, ఎస్‌కె.ఇబ్రహీం , రెముడాల లింగస్వామి, రెముడాల మధు, సాగర్ల గోవర్దన్, గంగాపురం గణేశ్, ముబీన్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి: కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నార్కట్‌పల్లి, గోపలాయపల్లి గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, దూదిమెట్ల సత్తయ్య, దార యాదయ్య, జేరిపోతుల భారత్, రాములు, ప్రజ్ఞాపురం సత్తి, సమద్, నర్ర వెంకనర్సింహారెడ్డి, గిరి, కొండల్‌రెడ్డి, నర్సింహ, నాగరాజు, బెల్లి గణేష్, సుజాత, గోపాల్, దేశగాని వెంక న్న, జితేందర్‌రెడ్డి, మచ్చ లింగస్వామి పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, జెడ్పీటీసీ ఎర్ర రణీల పాల్గొన్నారు.

మునుగోడు: కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాలు ఎగురవేశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత, డీసీసీబీ డైరెక్టర్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, నారబోయిన రవిముదిరాజ్, పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీక్, ఎండీ అన్వర్, యాదయ్య, సాగర్ల లింగస్వామి, పందుల భాస్కర్, జితేందర్ రెడ్డి, సుదర్శన్, ఉదయ్ పాల్గొన్నారు.

మర్రిగూడ: మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను మాస చంద్రశేఖర్, రాందాస్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, పగడాల యాదయ్య, ఈద రాములు, మాతంగి నవీన్, జమ్ముల వెంకటేష్‌గౌడ్, మేతరి శంకర్, మాదగోని శ్రీనివాస్, సురిగి రమేష్, సిరిపంగి శ్రీనివాస్, ఎడ్ల ముత్తయ్య, పంతంగి సుధాకర్, పల్లె యాదయ్య, వెంకటేష్, చంద్రయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.